1985 రక్తాక్షి సంక్రాంతి కథల పోటీలో సాధారణ ప్రచురణకు స్వీకరించిన కథ

# ఇదీ ప్రపంచం కాదు

## మలసాని జయచంద్రారెడ్డి

రాములమ్మ రంకెలేస్తోంది పెద్దగా. రంగమ్మ బెదురుతూ నిల్చుంది ఓ మూల. రాములమ్మ నోటికి ఆ పల్లెలో అందరూ దడుస్తారు ఆమె నోటిని గురించి ఆ చుట్టు ప్రక్కల పల్లెల్లో కూడా కథలుగా చెప్పుకుంటారు.

ఆ ప్రాంతంలోని మోతుబరులంతా ఆమెపై కన్నేసి మళ్ళీ ఆమె నోటికి భయపడి మానుకున్నారు.

పదిహేనేళ్ళ క్రితం మూడేళ్ళ కూతుర్నెత్తుకుని సుబ్బయ్య వెంట ఆ పల్లెకొచ్చింది రాములమ్మ.

అసలు రాములమ్మ పుట్టి పెరిగింది అక్కడికి పాతికమైళ్ళ దూరంలోని ఓ పల్లె టూళ్ళో. దగ్గర్లోని హైస్కూల్లో ఎనిమిదవ తరగతి దాకా చదివింది. పదమూడేళ్ళకే ఎద్దులా ఎదిగిపోయింది. బొద్దుగా ముద్దుగా గుమ్మటంలా వుండేది. కుర్రకారు గుండెల్లో గుబులు రేపుతూ వుండేది. మనిషితోపాటు కోరికలూ, ఆశలూ కూడా ఎదుగుతూ వచ్చాయి. రంగుల కలలు కంటూ వుండేది. చాలీచాలని సంసారంలో పుట్టిన దానికి ఆశలూ.కోరికలూ వుండడము ఎంత ప్రమాదకరమో తెలిసివచ్చే నాటికే చేతులు కాలాయి. ఆకులు పట్టుకుంటే మాత్రమేం లాభం!

జొన్నచేను కాపలాకాస్తున్న తన దగ్గరికొచ్చాడు రాజారెడ్డి ఓ రోజు. మున్సబు మల్లారెడ్డి ముద్దులకొడుకు రాజా. పట్నంలో బి.ఏ. చదువుతున్నాడు వచ్చి ఆ మాటా ఈ మాటా చెప్పాడు.పట్నంలోని అమ్మాయిల గురించీ. వారి షోకుల గురించీ. సినిమాల గురించీ. వాటిని చూడ్డంలోగల ఆనందంగురించీ ఇంకా ఎన్నో ఎన్నెన్నో చెప్పాడు. కళ్ళింత చేసుకుని ఆసక్తిగా వింటూ మధ్యమధ్యలో తన సందేహాలను అడిగి జవాబులు చెప్పించుకొంది. ఇంటికెళ్ళడానికి లేస్తూ. మళ్ళీ రేపు సాయంత్రం ఇటు వస్తానని చెప్పి వెళ్ళాడు.

ఆ రాత్రి రాములమ్మకు చాలాసేపు నిద్రపట్టలేదు. మనసు నిండా ఆలోచనలే. తన కలలరాజు రాజారెడ్డేననీ. అతనే తనని పెళ్ళిచేసుకుంటాడనీ మురిసిపోతూ నిద్రలోకి జారుకుంది. నిద్రలోనూ కలలే. తను రాజారెడ్డితో పట్నం వెళ్ళినట్లూ, అందమైన మేడల్లో వుంటూ, సినిమాలకూ, షికార్లకూ తిరుగుతున్నట్లూ. ఇంకా ఇంకా ఎన్నో కలలు. రంగుల కలలు.

మర్నాడు సాయంత్రం మళ్ళీ జొన్నచేను దగ్గరికి వచ్చాడు రాజారెడ్డి! ముందు రోజుకంటే ఆ రోజు మరీ చేరువయ్యారు. అనాడేకాదు. అతను సెలవుల్లో వున్న నెలన్నర రోజులూ వాళ్ళు జొన్న చేలదగ్గర కలుసుకుంటూనే వున్నారు.కాలేజీలుతెరిచాక మళ్ళీ తొందర్లోనే వస్తానని చెప్పి పట్నమెళ్ళిపోయాడు రాజా.

రాజా. లేకపోవడంతో లోకమంతా చీకటిలా అన్పించసాగింది రాములమ్మకు. రోజులు భారంగా కదులుతున్నాయి. మరో మూడు నెలలు గడిచాయి.

కళ్యాణ మొచ్చినా, కక్కొచ్చినా ఆగదంటారు. రాములమ్మకు కళ్యాణ మైతే రాలేదుగానీ కక్కు మాత్రం వచ్చింది.

ఓ రోజు చూసు క్రింద దోక్కుంటున్న కూతుర్ని చూసింది సుబ్బమ్మ. రెండు మూడు నెలలుగా రాములమ్మ ప్రవర్తనలో ఏదో మార్పు గమనిస్తున్న సుబ్బమ్మకు కూతురు వాంతిచేసుకోవడంతో అనుమానమొచ్చింది. నిలదీసి అడిగింది. నిస్సహాయంగా చూడ్డం తప్ప ఏం చేయలేకపోయింది రాములమ్మ.

జుట్టు పట్టి వంచి వీపు మీద దభీదభీమంటూ సాలుగు గుద్దింది సుబ్బమ్మ. గుడ్లనీరు కుక్కుకుంటూ నేలమీద పడి మూలగసాగింది రాములమ్మ.

"చెప్పు! చెప్పవే ముదనష్టపు ముండా! ఎవడు చేశాడీ పని. చెప్పు" అంటూ మరో నాలుగంటించింది.

పలకలేదు రాములమ్మ.

తారా స్థాయికి చేరుకుంది సుబ్బమ్మ కోపం.

"పలకవేమే దెష్టముండా! దీనిక్కారణమెవడో చెప్పి చావు?"

నోరు విప్పలేదు రాములమ్మ. మరీ రెచ్చిపోయింది సుబ్బమ్మ.

చెంపలపైనా, వీపుమీదా ఎక్కడపడితే అక్కడ ఐదు నిముషాలపాటు బాది ఆయాసంతో రొప్పుతూ విలబడింది సుబ్బమ్మ.

### తరంగాలు

"పేరు తెలియదా యింకేమి ప్రేమ నీది"
"పేరు దాచినావు" "మరెట్లు పిలుతువోయి"
అంతరంగ విశ్వవ్యాప్తమైన నిన్ను
వామనీకరించుటయేల వాక్కులోకి!

—కొత్తపల్లి సత్యశ్రీమన్నారాయణ

"చెప్పవేమే దెయ్యమా! నీకు కడుపు చేసిందెవరో చెప్పు. జుట్టుపట్టి లాక్కొచ్చి. నీ మెళ్ళో మూడు ముళ్ళూ వేయించి, నిన్నూ, వాణ్ణీ కట్టకట్టి బెటికి తోలేస్తాను." పలకలేదు రాములమ్మ.

"చెప్పవే! ఎల్లయ్య కొడుకా? పుల్లయ్య

చీకట్లోనే మూడుమైళ్ళు నడిచి రైలుస్టేషన్ చేరుకుంది.

మరునాడు వుదయం తొమ్మిది గంటలకు పట్నం చేరుకుంది. అంతా కొత్త. ఎటు వెళ్ళాలో. ఏంచేయాలో పాలుపోలేదు. కడుపులో కరకరమంటోంది. కనిపించిన హోటల్లో కెళ్ళి టిఫిన్ తిని కాఫీ త్రాగింది. అప్పటికి కాస్త తేరుకుంది.

ఆ వూళ్ళో రాజారెడ్డి ఎక్కడుంటాడో తెలీదు. కాసేపు ఆలోచించాక కాలేజీ దగ్గరికెళ్ళి తెలుసుకోవాలనుకుంది. రిక్షాలో కాలేజీకెళ్ళింది. కాసేపు కష్టపడ్డాక కనిపించాడు రాజారెడ్డి. రాములమ్మను చూడగానే ఆశ్చర్యపోయాడు. ఆనక సంతోషించాడు. ఆ రోజు మరి కాలేజీకి వెళ్ళకుండా ఆమెను తీసుకుని తన గదికి చేరుకున్నాడు.

అప్పుడు చెప్పింది రాములమ్మ కథంతా. చివరికి "ఏం చేద్దాం" అంది. పలకలేదు రాజారెడ్డి.

"దీనిమాటేమిటి" అంది తన కడుపువైపు



బావమర్దేనా? రాజమ్మ తమ్ముడా? ఎవడే ఆ దొంగ నా కొడుకు?" అంటూ హుంకరించింది. బెదిరించింది. లాలించింది. వూఁహూఁ. ఎన్ని చేసినా రాములమ్మ ఉలకలేదు. పలకలేదు.

"నీ ముఖం చూస్తే పంచమహా పాతకాలూ అంటుకుంటాయే, దరిద్రపు ముండా. నీ ముఖం చూపించకు. ఛూ!" అంటూ లోపలికెళ్ళిపోయింది సుబ్బమ్మ.

ఆ రాత్రి రాములమ్మ అన్నం తినలేదు. సుబ్బమ్మ పిలవనూ లేదు. ఆ రాత్రే తల్లి పెట్టెలో దాచి వుంచిన ఐదువందల రూపాయలూ తీసుకొని ఇల్లు వదిలింది రాములమ్మ. కాస్సేపు ఆత్మహత్య చేసుకుందామనుకుంది. ధైర్యం చాలలేదు. ఆలోచించి పట్నమెళ్ళడానికి నిశ్చయించుకుంది. ఆ

# సుభాషితాలు

లోకం అమర కృతులు అని ప్రశంసించే పుస్తకాలన్నీ లోకానికి దాని చెడ్డను ప్రతిబింబించేవే. —ఆస్కార్ వైల్డ్

* * *

పుస్తకాల సంఖ్యా బాహుళ్యం మనల్ని అజ్ఞానవంతులుగా చేస్తోంది. —వాల్టేర్

* * *

మంచి పుస్తకాలు మంచే చేసి వున్నట్లయితే, ప్రపంచం చాలా కాలం క్రితమే మారి వుండేది. —జార్జ్ మూర్

* * *

ఏ పరికరాలూ పుస్తకాలలా ఆకర్షణీయాలు కావు - నీవు వాటినెప్పుడూ తెరవకపోయినా; వాటిలోని ఒక అక్షరాన్ని కూడ చదవకపోయినా! —సిడ్నీ స్మిత్

* * *

ఒక నీరస పుస్తకాన్ని చదువుతూ నిద్రపోయాను. దానిని చదవడం కొనసాగిస్తూన్నట్లు కలకన్నాను. విసుగుతో మేల్కొన్నాను.

—హెన్‌రిచ్ హీన్.

* * *

మంచి పుస్తకాలను కాదని నిరూపించడానికి వీలులేదు: చెడ్డ పుస్తకాలు వాటినవి ఋజువు పరచుకుంటాయి.

—రెమిడీగర్ మోంట్

* * *

ప్రతి ఒక్కడూ ప్రశంసించే పుస్తకాలను ఎవ్వడూ చదవడు.

—అనటోల్ ఫ్రాంస్

* * *

ముఖ్యంగా పుస్తకాలు రెండు రకాలు ఎవరూ చదవనివి, ఎవరూ చదవదగనివి

—హెచ్.ఎల్. మెన్‌కెన్.

సేకరించిన వారు:

**-శంకరగంటి రంగాచార్యులు**

చూపి.

"ఆలోచిద్దాం" అన్నాడు నింపాదిగా రాజారెడ్డి.

"ఏమిటి ఆలోచించేది. అవతల నా ప్రాణం మీదకొచ్చి నేనేడుస్తుంటే" విసుగ్గా అంది రాములమ్మ.

"ఆవేశపడకు. ఈ వూళ్ళో నాకు బాగా తెలిసిన డాక్టరొకాయన వున్నాడు. రేపాయన వద్దకు వెళదాం" అన్నాడురాజా.

"డాక్టర్ దగ్గరకెందుకూ" అయోమయంగా అడిగింది రాములమ్మ.

"కడుపు తీయించుకోడానికి."

"వద్దు. నాకిష్టం లేదు. అదీ గాక నా కిప్పుడు నాలుగో నెల. ఇప్పుడు కడుపు తీయించుకుంటే ప్రాణానికే ప్రమాదమట. ఎవరో చెప్పగా విన్నాను" అంది భయంగా.

"ఏం కాదు. నే చెప్తున్నాగా, ఆనక నీవు మళ్ళీ మనూరెళ్ళి పోవచ్చు."

"ఊహూ! అక్కడికెళ్ళి మళ్ళీ ముఖం చూపించలేను."

"మరేం చేద్దామంటావ్?"

"పెళ్ళి చేసుకుందాం."

"చేసుకుని...."

"హాయిగా ఇక్కడే వుండిపోదాం"

"మెదడుండే మాట్లాడుతున్నావా. ఉన్నపాళంగా పెళ్ళిచేసుకొని ఎలా బ్రతుకుదామనుకుంటున్నావ్?" అడిగాడు రాజారెడ్డి.

మళ్ళీ రాజారెడ్డే అన్నాడు.

"చూడు రాములమ్మా! మరో ఐదారు నెలల్లో నా చదువై పోతుంది. తర్వాత ప్రయత్నిస్తే ఏదో ఉద్యోగం దొరక్కపోదు. అందాకా ఆగావంటే మన పెళ్ళవుతుంది. అప్పుడు ఎవరి పైన ఆధారపడకుండా స్వతంత్రంగా బ్రతకొచ్చు. ఏమంటావు?"

ఏమంటుంది? "సరే" అంది రాములమ్మ.

రాజారెడ్డి అప్పటికి తప్పించుకోవడానికి అలా అన్నాడేగాని, నిజంగా ఆమెను పెళ్ళి చేసుకునే ఉద్దేశముండికాదు. అంతకైతే అప్పటికి ఆలోచించుకోవచ్చనుకున్నాడు.

తర్వాత ఎంత చెప్పినా అబార్షన్ చేయించుకోవడానికి రాములమ్మ ఒప్పుకోలేదు. అయిష్టంగానే ఆమెతో కాపురం పెట్టాడు రాజారెడ్డి.

మరో ఆరెన్నెల్ల తరువాత ఆమెను హాస్పిటల్లో చేర్పించి పురుడుకూడాపోయించాడు. అప్పటికి పరీక్షలు కూడా పూర్తయ్యాయి.

ఇదంతా ఈ నోటా ఆ నోటా విన్న మల్లారెడ్డి హుటాహుటిగా పట్నమొచ్చి కొడుకును బాగా చీవాట్లు పెట్టి తనతో పల్లెకు లాక్కుపోయాడు. ఆ వేసవిలోనే తన చెల్లెలికూతురితో రాజారెడ్డికి పెళ్ళి కూడా చేశాడు.

పట్నంలో రాములమ్మ ఒంటరిదై పోయింది. తోడుగా నెలైనా నిండని కూతురుంది. వాళ్ళనూ. వీళ్ళనూ కాళ్ళూ చేతులూ పట్టుకొని బ్రతిమాలి భుజంగరావు గారింట్లో పనిమనిషిగా చేరింది. భుజంగరావు లక్షాధికారి. ఏవేవో వ్యాపారాలు చేస్తుంటాడు. మరికొద్దిరోజుల్లోనే భుజంగరావుగారి కారుడ్రైవరు పాపారావుకి తాళి కట్టించుకోకుండానేభార్యగామారిపోయింది. పాపారావు మొదటిపెళ్ళాం రెండేళ్ళక్రితం చచ్చిపోయింది. భార్యలేని పాపారావూ, భర్తలేని రాములమ్మా కలసి కాపురం పెట్టారు. మరో ఆరెన్నెల్లు గడవకుండానే కారు ప్రమాదంలో మొగుడు రాములమ్మ (పాపారావు) పోయాడు. దెబ్బమీద దెబ్బ పడడంతో రాములమ్మ చాలామారిపోయింది. ఒక రకమైన గయ్యాళితనమూ వచ్చేసింది.

ఓ చీకటి రాత్రి ఔట్ హౌస్‌లో కూతురితో నిద్రిస్తున్న రాములమ్మ పై ఓ మానవాకారం పడింది. నోట్లోంచి విస్కీ వాసన గుప్పుమంటోంది. అదిరిపడిలేచింది రాములమ్మ.

"అల్లరిచేయకు. పడుకో" ముద్దముద్దగా అన్నాడావ్యక్తి. ఆ గొంతు భుజంగరావుది. దగ్గర్లోనే చేతికేదో దొరికింది. చీకట్లోనే దాంతోనే బలంగా భుజంగరావు తల మీద కొట్టింది.

"అబ్బా" అంటూ ఒరిగిపోయాడు భుజంగం. రాములమ్మ గాభరాగా దీపం వెలిగించింది. భుజంగం తల చీలిపోయింది. రక్తం వరదలా ప్రవహిస్తోంది.

రాములమ్మ పాపనెత్తుకుని పిచ్చిదానిలా బయటకు పరుగెత్తింది. తెల్లవారడానికెంత సేపోలేదు. ఎటు వెళ్ళాలో తెలీకుండా వెళుతోంది. తెల్లవారుతూండగా ఓపూరి గుడిశ ముందు అరుగుపై చతికిలబడింది. పాప చలికి వణుకుతోంది.

ఆ ఇంట్లోంచి ఓ నలభై ఏళ్ళ మనిషి బైటికొచ్చాడు. రాములమ్మలేచి నిలబడింది.

"ఎవర్నువ్వు? ఏ వూరు?" ప్రశ్నించాడతను.

"బాబూ దిక్కులేనిదాన్ని. ఇంతకన్నా ఏమీ చెప్పలేను."

"నీకెవరూ లేరా"

"లేరు బాబూ?"

"ఈ పాప నీ కూతురా?"

"ఔను బాబూ"

"అయితే లోపలికి రా" లోనికి వెళ్తూ పిలిచాడతను.

సందేహిస్తూనే లోపలికెళ్ళింది రాములమ్మ

ఇప్పుడే వస్తానంటూ బయటికెళ్ళాడా వ్యక్తి. మరి కాస్సేపట్లో తిరిగొచ్చి రాములమ్మ చేతికో పొట్లమిస్తూ "ఈ టిఫిను

సువ్వు తిను. ఇదో ఈ పాలు పాపకు పట్టు" అంటూ మరో చేతిలోని పాలచెంబు కూడా రాములమ్మ కందించాడు.

"వద్దు బాబూ! నీకెందుకు శ్రమ. నేను వెళ్తాను" అంది రాములమ్మ.

"ఎవరూ లేరంటున్నావు. ఎక్కడికెళ తావు-నాతోనే ఉండిపోరాదూ?నాకు అన్నం చేసిపెట్టడానికూడా ఎవరూలేరు. నాక్కాస్త వుడకేసి పెడుతూవుండు" అన్నాడా వ్యక్తి రంగయ్య.

రాములమ్మ ఆలోచించింది. ఏ నీడాలేని తనకు అండగా వుంటానంటున్నాడు. ముఖ్యంగా తనకూ. పాపకూ ఓ రక్షణ అవసరం అనుకొని "సరే అలాగే ఉండి పోతాను" అంది.

మరి కాస్సేపట్లో రంగయ్య రిక్షా తీసు కొని వెళ్ళిపోయాడు.

మధ్యాహ్నం రంగయ్య వచ్చేసరికి అన్నం. కూరా వండింది రాములమ్మ. రంగయ్య తృప్తిగా తిని కాస్సేపు పడుకుని లేచి మళ్ళీ రిక్షా తీసుకుని వెళ్ళాడు.

ఆనాటి నుంచే రాములమ్మా. రంగయ్యా భార్యా భర్తలయ్యారు.

రంగయ్య అప్పుడప్పుడూ సుబ్బయ్య అనే నలభై ఏళ్ళ పల్లెటూరి వ్యక్తిని ఇంటికి తీసుకొస్తూ వుండేవాడు. పట్నానికి ఆరు మైళ్ళ దూరంలోని ఓ పల్లెలో వుంటున్నాడ తను. అతనికి భార్య బిడ్డల్లేరు. ఎప్పుడో పెళ్ళయినా నాలుగేళ్ళకే పెళ్ళాం కలరా వచ్చి పోయిందట. మళ్ళీ పెళ్ళి చేసుకో లేదు. సుబ్బయ్యకు నాలుగు పాడిగేదె లున్నాయి.అవే అతని జీవనాధారం. ప్రతి రోజూ సైకిలు మీద పట్నానికి పాలు తీసుకొచ్చి హోటల్లో పోసి పోతుంటాడు.

## విహంగాలు

అవిగో...

భావనల రెక్కలు
స్వేచ్ఛా విహంగాలు
నా వైపు రండి.
అరే!
నా దరి చేరవే భావనలు
అందట్లేదు అక్షరరూపం
అవును!
అందరు,
భావుకత ఉందంటారు నా వ్రాతల్లో
విచిత్రం...
నా వ్రాతల్లో కవితారూపం మృగ్యం
ఎందుకంటే
నా భావనలనంత విశాలం.

—నారాయణ

అప్పుడప్పుడు రంగయ్యతో కలిసి వచ్చి కాస్సేపుండి వెళ్తుంటాడు. ఇద్దరూ ఒకే వూరివాళ్ళు.ఐదేళ్ళ క్రితం బ్రతుకుతెరువు వెదుక్కుంటూ పట్నం వచ్చిన రంగయ్య రిక్షా లాగుతూ బ్రతుకుతున్నాడు.

ఓ మధ్యాహ్నం భగ్గుమని ఎండలు మండిపోతున్న వేళ నలుగురు రిక్షావాళ్ళు రంగయ్య శవాన్ని రిక్షాలోనే వేసుకొచ్చి రాములమ్మ కప్పగించారు. వాళ్ళు చెప్పగా తెల్సిందేమిటంటే - సెంటర్లో స్పీడుగా వస్తున్న లారీ క్రింద రంగయ్య రిక్షాతో సహా పడ్డాడు. లారీ ఆగకుండా వెళ్ళి పోయింది. రంగయ్య ప్రాణం గాల్లో కలిసిపోయిందని

రాములమ్మకు ఏడుపు రాలేదు. అలాగని బాధలేదని కాదు. తన బ్రతుకుపై తనకే అసహ్యమేసింది. తన జాతకమే మంచిది కాదనుకుంది. చావాలనుకుంది. మూడేళ్ళ కూతుర్ని చూసి కనీసం పాప కోసమైనా బ్రతకాలనుకుంది.

ఆ కష్టసమయంలో సుబ్బయ్య ఓదార్పు మాటలు రాములమ్మకు ఊరట కలిగిం చాయి. రంగయ్య అంత్యక్రియలు జరిగిన మర్నాడే కూతుర్నెత్తుకొని సుబ్బయ్య వెంట పల్లె కొచ్చేసింది. అప్పట్నుంచీ ఇప్పటిదాకా సుబ్బయ్యతోనే వుంది. ఉదయం లేవగానే పాలు పితికి పట్నానికి పంపించడం. పగలంతా గేదెల్ని మేపు కుంటూ వుండడమే ఆమె పని.

కూతురు రంగమ్మ కిపుడు పద్దెనిమి దేళ్ళు. పద్దెనిమిదేళ్ళ వయసులో రాము లమ్మ ఎలా వుండేదో ఇప్పుడు రంగమ్మ కూడా అలానే వుంది. వయసుకు తగిన కోరికలు మనసులో సుళ్ళు తిరుగు తున్నాయి. రంగుల కలలు కంటోంది.

* * *

ఇదంతా కళ్ళముందు మెదిలి రాములమ్మ వణికిపోయింది. మరోసారి హుంకరిం చింది.

"చెప్పు ఎవడే వాడు?"

పద్దెనిమిదేళ్ళ క్రితం తన తల్లి తనను ఎలా అడిగిందో ఇప్పుడు తన కూతుర్ని తను అలాగే అడుగుతోంది.

అసలు ఏం జరిగిందంటే.

గతంలో తనకు లాగానే ఇప్పుడు తన కూతురికీ కక్కొచ్చేసింది కళ్యాణం రాకుం డానే. ఆ విషయమే ఇప్పుడు అడుగు తోంది.

"మరే.... అమ్మా ఆ బుచ్చిరెడ్డి కొడుకు కోటిరెడ్డి లేడూ...."

"ఆఁ ఆఁ వున్నాడూ...."

"అతను.... అతనే చేశాడీపని" నసి గింది రంగమ్మ.

రాములమ్మ గుండె ఝల్లుమంది.

ఆ కోటిరెడ్డి పట్నంలో డిగ్రీ చదువు తున్నాడు ఒకప్పటి రాజారెడ్డి లాగానే.

"వాడికీ, నీకూ ఎలా కుదిరిందే పాడు ముండా?"

"మరే..నేను దోకుడు గడ్డికి జొన్నచేల గట్ల మీదికి పోతానా—మరి కోటిరెడ్డి కూడా సెలవుల్లో వచ్చినప్పుడు వచ్చేవాడు అక్క డికి. నన్ను పెళ్ళి కూడా చేసుకుంటాననా డమ్మా" కాస్త గర్వంగా చెప్పింది రంగమ్మ.



"పెళ్ళి చేసుకుంటానంటే ఎట్లా నమ్మావే గబ్బు ముండా! అలాంటి మాటలు చెప్పేవాళ్ళంతా నట్టేట్లో ముంచి చక్కా-పోతారే" బాధగా అంది రాములమ్మ.

బేలగా చూసింది రంగమ్మ.

రాములమ్మ మనసంతా అదోలా అయి పోయింది. చిన్నతనంలో తనకెలా జరిగిందో ఇప్పుడు తన కూతురికి అలాగే జరిగింది. చరిత్ర పునరావృతమౌంతోదా? ఇప్పుడు తను దాన్ని బెదిరిస్తే అదీ తన లాగే ఇల్లొదిలి వెళ్ళిపోతుందేమో! అలా వెళ్ళిందంటే తనలాగే అష్టకష్టాలూ పడుతుంది. అందుకే రాములమ్మ ఆలోచించింది. ఇలా అంది:

"చూడమ్మా! జరిగిందేదో జరిగింది. నేను చెప్పినట్లువిని బుద్ధిగా నడుచుకో. వచ్చే వేసవిలో నీకు పెళ్ళిచేసి అత్తారింటికి పంపిస్తాను. రేపు పట్నమెళ్ళి డాక్టరు దగ్గర కడుపు తీయించుకొద్దాము. మళ్ళీ ఇలాంటి తెలివి తక్కువ పనులెప్పుడూ చేయకు."

"అలాగే" నన్నట్లు తలాడించింది రంగమ్మ.

ఆ మర్నాడే పట్నమెళ్ళి గుట్టుచప్పుడు కాకుండా పని ముగించుకొచ్చారు.

ఆ వేసవిలోనే రంగమ్మ పెళ్ళి కూడా జరిగిపోయింది.

* * *

ఇది కొన్నాళ్ళ క్రితం జరిగిన కథ. రాములమ్మ అనుకొన్నట్లు చరిత్ర పునరావృతం కావడంలేదు. పురోగమిస్తోంది. అంచెలంచెలుగా సమాజం చైతన్యం నింపుకుంటోంది. వెనుకటిలా ఆడది ఇప్పుడు బానిసకాదు. సమాజాన్ని సవాలు చేస్తూ ఎదురు తిరుగుతోంది.

చిన్నతనంలో రాములమ్మకు అన్యాయం జరిగితే నోరు మూసుకొని కష్టాలనుభవించింది. సుబ్బమ్మ కూడా చాదస్తంగా ఆలోచించిందేగాని ఏదో ఒకటిచేసి కూతురి భవిష్యత్తు సుగమం చేయలేక పోయింది. కానీ రాములమ్మ అలాకాదు. కూతురికి అబార్షన్ చేయించి ఆపై పెళ్ళిచేసి మరికొంత పురోగమించింది.

ఇంకా కొన్నాళ్ళు పోతే ఒకవేళ రంగమ్మకూతురికి కూడా అమ్మా. అమ్మమ్మల్లాగే జరిగితే ఆమె ఏం చేస్తుందో మనం ఊహించుకోవచ్చు. తనకు అన్యాయం చేసినవాణ్ణి ఏదో విధంగా, అవసరమైతే దౌర్జన్యంగానైనా సరే పెళ్ళి చేసుకుంటుంది.

ఈనాడు స్త్రీల చరిత్రలు పునరావృతం కావడంలేదు. పురోగమిస్తున్నాయ్!

## అమ్మాయి కవిత్వం

అతడి మొహం
వెలిసిన చీరెలా వుంది.
ఈ గది బిగుతు రవికలా
ప్రాణం తీస్తోంది
ఆ పాప—
సిగ పువ్వులా నవ్వుతోంది.
అతడామెను
జడ పిన్నులా వాటేసుకున్నాడు.
ఆమె—
రుబ్బు రోలులా వుంది.
ఈ లోకం—
తల పేలులా నన్ను బాధిస్తోంది.

—గన్ను కృష్ణమూర్తి




daCunha/AS/27/84/TL